సాక్షి శ్రీసత్యసాయి జిల్లా

శనివారం । 16 । మార్చి । 2024



టన్ను చీనీ రూ.24 వేలు

అనంతపురంవ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం టన్ను చీనీకాయలు గరిష్టంగా రూ.24 వేలు, కనిష్టంగా రూ.10 వేల ప్రకారం క్రయ విక్రయాలు జరిగాయి.



కిలో టమాట రూ.13

అనంతపురం శివారు కక్కలపల్లి మండీలో శుక్రవారం కిలో టమాట గరిష్టంగా రూ.13, కనిష్టంగా రూ.5, సరాసరిన రూ.8 ప్రకారం క్రయ విక్రయాలు జరిగాయి.

రంజాన్ వేళలు

శనివారం	ఆదివారం
సాయంత్రం	ఉదయం
ఇఫ్తార్ : 6.33	సెహరీ : 5.12



న్యూస్‌రీల్

వంకర పాదాల సమస్యలకు పరిష్కారం

- జీజీహెచ్‌లో ప్రపంచ జనన అవయవ లోపాలపై అవగాహన



చిన్నారిని పరిశీలిస్తున్న డాక్టర్ ఆత్మారాం, చిత్రంలో సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు

అనంతపురం మెడికల్: వంకర పాదాలతో జన్మించిన పిల్లలకు తగు చికిత్సనందిస్తే సత్ఫలితాలుంటాయని ప్రభుత్వ సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కేఎస్ఎస్ వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రిలోని డీఈఐసీలో ప్రపంచ జనన అవయవ లోపాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిన్నారులకు ఆర్థో విభాగాధిపతి డాక్టర్ ఆత్మారాం బృందం పరీక్షించి, తగు సూచనలు, సలహాలు అందజేశారు. సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వంకర పాదాలతో ఇబ్బంది పడుతున్న 50 మంది చిన్నారులకు పిండికట్టు, కొన్ని సహాయ పరికరాల ద్వారా పాదాలను త్వరితగతిన సాధారణ స్థితికి తీసుకొచ్చినట్లు చెప్పారు. పుట్టుకతో వచ్చు శారీరక లోపాలున్న చిన్నారులకు డీఈఐసీలో ఉచితంగా సేవలందిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నారాయణస్వామి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ గౌస్, డీఈఐసీ మేనేజర్ రజిత పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్ పరీక్షలు



పరీక్ష అనంతరం కేంద్రం నుంచి ఆనందంగా ఇళ్లకు వెళ్తున్న విద్యార్థినులు

పుట్టపర్తి: ఇంటర్ పరీక్షలు ముగిశాయి. మొదటి సంవత్సరం పరీక్షలు ఈనెల 1 నుంచి ప్రారంభమై గురువారం ముగియగా, ద్వితీయ సంవత్సరం పరీక్షలు 2 నుంచి ప్రారంభమై శుక్రవారంతో ముగిశాయి. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ప్రశాంతంగా ముగియడంతో ఇంటర్ బోర్డు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. చివరి రోజు శుక్రవారం ద్వితీయ సంవత్సరం కెమిస్ట్రీ-2, కామర్స్-2 పరీక్షలు జరిగాయి. జనరల్ విద్యార్థులు 7,802 మంది, ఒకేషనల్ విద్యార్థులు 628 మంది హాజరయ్యారు. మొత్తంగా 327 మంది గైర్హాజరైనట్లు ఇంటర్ విద్యాధికారి రఘునాథరెడ్డి తెలిపారు.

ఊళ్లకు బయలు దేరిన విద్యార్థులు..

పరీక్షలు ముగియడంతో హిందూపురం, కదిరి, పుట్టపర్తితో పాటు చుట్టుపక్కల ఉన్న కళాశాలల హాస్టళ్లు, బయట అద్దె గదుల్లో ఉంటున్న విద్యార్థులు సొంతూళ్లకు బయలుదేరి వెళ్లారు. చివరి రోజు పరీక్ష కేంద్రాల్లోని బయటకు రాగానే కేరింతలు కొట్టారు. తల్లిదండ్రులు, బంధువుల సహకారంతో లగేజీలు తీసుకుని సొంతూళ్లకు పయనమయ్యారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



కేక్ కట్ చేస్తున్న డీపీటీఓ మధుసూదన్, ఈయూ నేతలు

పుట్టపర్తి టౌన్: ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో మహిళలు రాణించాలని డీపీటీఓ మధుసూదన్ ఆకాంక్షించారు. ఏపీ పీటీడీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక షాదీమహల్‌లో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీపీటీఓ మధుసూదన్ హాజరై, కేక్ కట్ చేసి మహిళా ఉద్యోగులు, కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళల సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన చట్టాలను అమలు చేస్తోందని, ఈ చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఈయూ డిపో అధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యదర్శి సాదిక్ బాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్యాలప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఆ రోజులు మాకొద్దు బాబూ..



ఈ చిత్రంలోని వృద్ధుని పేరు వెంకటరాముడు. బత్తలపల్లి మండలం అప్పరాచెరువు. దివ్యాంగుడైన ఈయనకు ఏళ్లుగా సామాజిక పింఛన్ అందేది. అయితే టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్ రద్దు చేశారు. దీంతో వెంకటరాముడు జన్మభూమి కార్యక్రమాలతో పాటు అధికారులకూ అర్జీలిచ్చాడు. అయినా మంజూరు కాకపోవడంతో నేరుగా కలెక్టర్‌ను కలిసి అర్జీ ఇచ్చుకున్నారు. కలెక్టర్ ఎంపీడీఓకు సిఫారసు చేయగా, అప్పటి ఎంపీడీఓ లక్ష్మీబాయిని కలిశాడు. కలెక్టరైనా, తానైనా జన్మభూమి కమిటీ సభ్యుల సిఫారసు లేకుండా పింఛన్ మంజూరు చేయలేమన్నారు. దీంతో వెంకటరాముడు పింఛన్‌పై ఆశ చంపుకున్నాడు. కానీ రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే వలంటీరే ఇంటి వద్దకు వచ్చి అతనికి పింఛన్ మంజూరు చేయించారు. నాటి జన్మభూమి కమిటీల పేరు చెబితే ఇప్పటికీ వెంకటరాముడు భయపడిపోతున్నాడు. అలాంటి రాక్షస పాలన మళ్లీ రాకుండా చూసుకోవాలని అందరికీ చెబుతున్నాడు.



ఇతని పేరు సంజీవరెడ్డి. రొద్దం మండలం పెద్దగువ్వలపల్లి. దివ్యాంగుడైన ఇతను వైఎస్సార్ సీపీ మద్దతుదారుడని జన్మభూమి కమిటీ సభ్యులు పింఛన్ తొలగించారు. పలుమార్లు అర్హత పత్రాలన్నీ సమర్పించి దరఖాస్తు చేసినా పింఛన్ మంజూరు చేయలేదు. పైగా జన్మభూమి కమిటీ సభ్యులు "మీకు పథకాలు ఇచ్చేందుకేనా మేం అధికారంలోకి వచ్చింది..మీరెన్నిసార్లు దరఖాస్తు చేసినా మేం సంతకం పెట్టం. మా సంతకం లేకుండా నువ్వు కలెక్టర్‌కు అర్జీ ఇచ్చినా ఏ పథకమూ మంజూరు కాదు' అంటూ సంజీవరెడ్డి ముఖం మీదే చెప్పేశారు. దీంతో ఆయన టీడీపీ ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బందులు పడ్డాడు. రాష్ట్రంలో వైఎస్ జగన్ సర్కార్ అధికారంలోకి రాగానే అర్హత ఆధారంగా ఆయనకు పింఛన్ మంజూరైంది. ఇంటికే వచ్చి వలంటీర్ పింఛన్ మొత్తం అందిస్తుండగా సంజీవరెడ్డి సంతోషంగా ఉంటున్నాడు.



ఏకపక్షం.. అర్హులకు అన్యాయం

- టీడీపీ హయాంలో రెచ్చిపోయిన జన్మభూమి కమిటీలు
- పథకాలన్నీ పచ్చ చొక్కాలకే పంచిన వైనం
- అర్హత ఉన్నా నిరుపేదలకు అందని సంక్షేమం
- అనాటి రోజులు తలచుకుని భయపడిపోతున్న జనం

సాక్షి నెట్‌వర్క్: అది 2014 – 2019 మధ్య కాలం. ఆ ఐదేళ్ల టీడీపీ పాలన ఏకపక్షంగా సాగింది. స్థానిక ప్రజాప్రతినిధులను పక్కనపెట్టి టీడీపీకి చెందిన వారితో జన్మభూమి కమిటీలు ఏర్పాటు చేసి పెత్తనం కట్టబెట్టింది. ఆ కమిటీలు సభ్యులు రాజ్యాంగేతర శక్తులుగా మారి అరాచకం సృష్టించారు. రాజకీయ వివక్ష చూపుతూ టీడీపీకి మద్దతుగా నిలవని వారికి నరకం చూపించారు. కేవలం తమ పార్టీకి అనుకూలమైతే చాలు అర్హత లేకపోయినా లబ్ధి చేకూర్చారు. అర్హతలు ఉన్న ఎంతోమందికి అన్యాయం చేశారు. ఓటు వేయలేదని, ప్రత్యర్థి పార్టీకి అభిమానులని, కార్యకర్తలని ముద్ర వేసి సంక్షేమ పథకాలకు దూరం చేశారు. ఇల్లు, రేషన్ కార్డులు, పింఛన్లు, రుణాలకు దరఖాస్తు చేసుకున్నా.. కాళ్లవేళ్లాపడి ప్రాధేయపడినా కనికరించలేదు. వివిధ పథకాల కింద రుణాల మంజూరులోనూ ఏకపక్షంగానే వ్యవహరించారు. ఏకంగా సభలు, సమావేశాల్లోనే టీడీపీ వారికి తప్ప ఇంకెవ్వరికీ సంక్షేమ పథకాలు ఇచ్చేదే లేదని జన్మభూమి కమిటీ సభ్యులు తెగేసి చెప్పిన సందర్భాలు ఉన్నాయి. ఆఖరుకు రోడ్లు, కాలువల నిర్మాణంలో సైతం వివక్ష చూపించారు. ఆ ఐదేళ్ల అరాచకపాలనను ప్రజలు నేటికీ గుర్తు చేసుకుంటున్నారు.

గతంలో నరకం చూశాం



మేము పొట్టకూటి కోసం గతంలో పక్క రాష్ట్రానికి వలస వెళ్లగా, అప్పటి టీడీపీ ప్రభుత్వం రేషన్ కార్డు రద్దు చేసింది. 20 సార్లు రేషన్‌కార్డుకు దరఖాస్తు చేసుకున్నా.. జన్మభూమి కమిటీ సభ్యులు మంజూరు చేయలేదు. నిరుపేదలమైన మాకు ఏ పథకమూ అందకుండా నరకం చూపారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే జన్మభూమి కమిటీల పీడ విరగడైంది. ఇప్పుడు పథకాలన్నీ అందుతున్నాయి.

– లక్ష్మీదేవమ్మ, ఆలూడి, అగళి మండలం

సీసీ రోడ్డు పనులు ఆపేశారు



టీడీపీ ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీ సభ్యులు రాజకీయ వివక్షతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించారు. మా గ్రామంలోని బీసీ కాలనీకి అప్పట్లో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు మంజూరైంది. అయితే ఆ కాలనీలో అంతా వైఎస్సార్ సీపీ మద్దతు దారులు ఉన్నారన్న కారణంతో పనులు అడ్డుకున్నారు. ఇలా చాలా గ్రామాల్లో అభివృద్ధికి ఆటంకం కలిగించారు.

– నారాయణ రెడ్డి, వేపకుంట గ్రామం, కనగానపల్లి

నాడు ఒక్క పథకమూ ఇవ్వలేదు



గత టీడీపీ హయాంలో అంతా జన్మభూమి కమిటీలదే పెత్తనం. టీడీపీ కండువా వేసుకున్న వారికే పథకాలు అందించారు. అర్హులు కమిటీ సభ్యుల ఇళ్ల వద్దకు వెళ్లి బతిమాలినా ...మా టీడీపీ వాళ్లకే లేవు.. మీకు ఎలా ఇస్తామని వెళ్లగొట్టారు. చివరకు బ్యాంకుల్లో సబ్సిడీ రుణాలు కావాలన్నా జన్మభూమి కమిటీ సభ్యుల సంతకాలు కావాల్సి వచ్చేది.

– జింకా చంద్ర, కొత్తపేట, ధర్మవరం

గతలో పథకాలన్నీ వారికే...



నేను పుట్టుకతోనే దివ్యాంగుడిని. 85 శాతంపైబడి వైకల్యం ఉన్నట్లు ధ్రువీకరణ పత్రం ఉన్నా... టీడీపీ హయాంలో నాకు పింఛన్ మంజూరు కాలేదు. జన్మభూమి కమిటీల చుట్టూ తిరిగినా ఫలితం లేదు. అప్పుడంతా ఆ పార్టీ వారికే పథకాలు ఇచ్చారు. ఇప్పుడు నాకు ప్రతి నెలా రూ. 3వేల పింఛన్ అందుతోంది.

– తిప్పేస్వామి, దివ్యాంగుడు, కాకి గ్రామం, రొళ్ల మండలం

వితంతువునన్నా కరుణించలేదు



నేను వితంతువును. నాకు ముందూ వెనుకా ఎవరూ లేరు. రేషన్ కార్డు కోసం గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అనేక సార్లు అర్జీ ఇచ్చినా ఫలితం లేకుండా పోయింది. నా పరిస్థితిని జన్మభూమి కమిటీలకు వివరించినా జాలిచూపలేదు. అయితే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రేషన్ కార్డు మంజూరైంది. పథకాలన్నీ అందుతున్నాయి.

– ముత్యాలమ్మ, షిర్డీసాయి కాలనీ, గోరంట్ల

రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేద్దాం

- జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్
- రమణారెడ్డి అధ్యక్షతన వ్యవసాయ సలహా మండలి సమావేశం





మాట్లాడుతున్న జేసీ అభిషేక్ కుమార్, చైర్మన్ రమణారెడ్డి, పాల్గొన్న జిల్లా అధికారులు

పుట్టపర్తి అర్బన్: వ్యవసాయ, అనుబంధ రంగాలను మరింత పటిష్టం చేసి రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేద్దామని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ..రైతుల కోసం ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తోందని, అర్హులందరికీ అందే విధంగా చూడాలన్నారు. జిల్లాలో జగనన్న పాలవెల్లువ కార్యక్రమాన్ని విస్తృతం చేయాలన్నారు. అర్హత కలిగిన పాడి రైతులకు రుణాలు ఇప్పించాలన్నారు. మామిడి తోటల సంరక్షణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా రబీ పంటల సాగు, ఈ-క్రాప్ బుకింగ్ తదితర అంశాలపై సమీక్షించారు.

అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి..

జిల్లాలో మామిడితోటల విస్తీర్ణం ఎక్కువగా ఉందని, పంట కాపాడుకునేందుకు అవసరమైన చర్యలు వివరిస్తూ రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు ఆవుటాల రమణారెడ్డి అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మేర కంటే పంట రుణాల కంటే అధికంగా ఇచ్చే విధంగా చూడాలన్నారు. ఆర్‌బీకేల్లో పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు మాట్లాడుతూ.. ఖరీఫ్‌లో 1,00,444 క్వింటాళ్ల విత్తన కాయల మంజూరుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏపీఎంఐపీ పీడీ సుదర్శన్ మాట్లాడుతూ... 2023-24 సంవత్సరానికి డ్రిప్పు, స్ప్రింక్లర్లకు 7,698 మంది రైతులు 9,188.4 హెక్టార్లకు రిజిస్ట్రేషన్లు చేసుకున్నారన్నారు. ఇందులో 6,239 మందికి రైతులకు పరికరాలు అందజేయాల్సి ఉందన్నారు. సమావేశంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి చంద్రశేఖర్, పట్టు పరిశ్రమ శాఖ అధికారి పద్మమ్మ, ఎల్‌డీఎం రమణకుమార్, అగ్రి అడ్వయిజరీ బోర్డు సభ్యులు రవిచంద్రారెడ్డి, ఏడీసీసీ బ్యాంకు మేనేజర్ సురేఖ, మార్కెటింగ్ ఏడీ నరసింహమూర్తి, విద్యుత్ శాఖ డీఈ శర్వానంద పాల్గొన్నారు.

రేపు గ్రూప్-1 ప్రిలిమ్స్

- పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి
- రెండు సెషన్లుగా 33 కేంద్రాల్లో పరీక్ష
- ఉమ్మడి జిల్లాలో హాజరుకానున్న 11,587 మంది
- పరీక్ష కో-ఆర్డినేటింగ్ అధికారి మేఘస్వరూప్ ఆదేశం



మాట్లాడుతున్న పరీక్ష కో-ఆర్డినేటింగ్ అధికారి మేఘ స్వరూప్, చిత్రంలో డీఆర్‌ఓ రామకృష్ణారెడ్డి, ఏఎస్పీ విజయభాస్కర్‌రెడ్డి, ఏపీపీఎస్సీ అధికారులు

అనంతపురం అర్బన్: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో ఈ నెల 17న జరగనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలని పరీక్షల కో-ఆర్డినేటింగ్ అధికారి, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్ అధికారులను ఆదేశించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలోని 33 కేంద్రాల్లో జరగనున్న పరీక్షకు 11,587 మంది అభ్యర్థులు హాజరవుతారన్నారు. పరీక్ష నిర్వహణపై కమిషనర్ శుక్రవారం కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో డీఆర్‌ఓ జి.రామకృష్ణారెడ్డి, ఏఎస్పీ విజయభాస్కర్‌రెడ్డి, ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రెటరీ కె.శ్రీనివాసరావు, సెక్షన్ ఆఫీసర్లు యోగేశ్వరరావు, వెంకటరమణతో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష నిర్వహణకు కేంద్రానికి ఒకరు చొప్పున 33 మంది సీనియర్ జిల్లాస్థాయి అధికారులను లైజన్ అధికారులుగా నియమించామన్నారు. వీరు పోలీసు ఎస్కార్ట్‌తో ప్రశ్నపత్రాలను కేంద్రాలకు తీసుకెళ్లాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాలుగా ఉన్న కళాశాలల ప్రిన్సిపాళ్లు చీఫ్ సూపరింటెండెంట్లుగా వ్యవహరిస్తారన్నారు. కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని చెప్పారు. పరీక్ష రెండు సెషన్లుగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2 గంటగల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుతుందన్నారు. కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలతో పాటు వైద్య శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. వేసవి తీవ్రత నేపథ్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు.

గంట ముందే చేరుకోవాలి..

అభ్యర్థులు నిర్దేశించిన పరీక్ష సమయానికి గంట ముందే కేంద్రాలకు చేరుకోవాలని పరీక్ష కో-ఆర్డినేటింగ్ అధికారి మేఘ స్వరూప్ చెప్పారు. హాల్‌టికెట్‌తో పాటు ప్రభుత్వం జారీ చేసిన ఏదేని (ఆధార్, పాన్, ఓటరు ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్, తదితర) గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించబోరన్నారు.

'పది' పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



పరీక్ష రాస్తున్న విద్యార్థులు (ఫైల్)

- 18 నుంచి ప్రారంభం కానున్న పరీక్షలు
- జిల్లా నుంచి 27,555 మంది విద్యార్థులు
- 115 కేంద్రాలు ఏర్పాటు చేసిన అధికారులు

పుట్టపర్తి: పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈనెల 18 నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలు 30న ముగుయనున్నాయి. రోజూ ఉదయం 9.30 నుంచి 12.45 గంటల వరకు పరీక్ష ఉంటుంది. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి 27,555 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానుండగా, అధికారులు 115 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎండలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు తదితర సౌకర్యాలన్నీ కల్పించారు.

1,250 మంది ఇన్విజిలేటర్లు..

పదో పరీక్షల నిర్వహణకు మొత్తంగా 1,250 మంది ఇన్విజిలేటర్లు నియమించారు. అలాగే కేంద్రానికి ఒకరు చొప్పున 115 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 115 మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, 14 మంది అడిషనల్ డిప్మామెంటల్ ఆఫీసర్లను నియమించారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉండే విధంగా చర్యలు తీసుకున్నారు. రెవెన్యూ, విద్యాశాఖ, పోలీసు అధికారులతో ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేశారు.

లీక్ చేస్తే దొరికిపోతారు..

ప్రభుత్వం ఈసారి పదో తరగతి ప్రశ్నపత్రాల తయారీలో కొత్త టెక్నాలజీని ఉపయోగించింది. ప్రశ్నపత్రాన్ని ఫొటో తీసినా, జిరాక్స్ చేయించినా అది ఏ ఊరు, ఏ కేంద్రం, ఏ విద్యార్థికి కేటాయించిన ప్రశ్నపత్రమో తెలిసిపోతుంది. దీంతో ఎవరైనా లీక్ చేయాలని చూసినా ఇట్టే దొరికిపోతారు.

పదో తరగతి పరీక్షల షెడ్యూల్ ఇలా..		
తేదీ	సబెక్టు	సమయం
18.03.24	ఫస్ట్ లాంగ్వేజ్	9.30 - 12.45 వరకు
19.03.24	సెకండ్ లాంగ్వేజ్	9.30 - 12.45 వరకు
20.03.24	ఇంగ్లిష్	9.30 - 12.45 వరకు
22.03.24	మ్యాథమేటిక్స్	9.30 - 12.45 వరకు
23.03.24	ఫిజికల్ సైన్స్	9.30 - 11.30 వరకు
26.03.24	బయాలజికల్ సైన్స్	9.30 - 11.30 వరకు
27.03.24	సోషియల్	9.30 - 12.45 వరకు
28.03.24	ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-2 (కాంపోజిట్ కోర్సు)	9.30- 11.15 వరకు
	మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1 సంస్కృతం, అరబిక్ పేపర్	9.30 - 12.45 వరకు
30.03.24	మెయిన్ లాంగ్వేజ్ పేపర్-2 సంస్కృతం, అరబిక్ తదితరాలు	9.30 - 12. 45 వరకు
	ఒకేషనల్ కోర్సు థియరీ	9.30 - 11.30 వరకు

ఏర్పాట్లు పూర్తి చేశాం



పదో తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేశాం. విద్యార్థులు 8.45 గంటల నుంచే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి. ఆలస్యమైతే కేంద్రాల్లోకి అనుమతించం. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాం. పరీక్ష కేంద్రంలోనికి సెల్‌ఫోన్లకు అనుమతి లేదు.

– మీనాక్షి, జిల్లా విద్యాశాఖ అధికారిణి

పల్లె సింధూరకు తొలిరోజే షాక్

- ప్రచారంలో కనిపించని తెలుగు తమ్ముళ్లు
- అనంత 'పీవీకేకే' నుంచి విద్యార్థులను రప్పించిన వైనం
- ఎండవేడిమి తట్టుకోలేక అరగంటకే ముగిసిన ప్రచారం



జనాలు లేక వెలవెలబోతున్న టీడీపీ ప్రచారం

కొత్తచెరువు: పుట్టపర్తి టీడీపీ అభ్యర్థి పల్లె సింధూరరెడ్డికి ప్రచారంలో తొలిరోజే తెలుగు తమ్ముళ్లు షాకిచ్చారు. శుక్రవారం ఆమె కొత్తచెరువు మండలం కేశాపురం నుంచి ఎన్నికల రోడ్డు షోను ప్రారంభించారు. ప్రచారం తొలిరోజున భారీగా జనాన్ని చూపించాలని సింధూరరెడ్డి మామ పల్లె రఘునాథరెడ్డి ఎంతగా ప్రయత్నించినా పెద్దగా ప్రయోజనం లేకపోయింది. 'పల్లె'కు వ్యతిరేకంగా ఉన్న బీసీ సామాజిక వర్గానికి చెందిన వడ్డెర్లు, క్రియాశీలకంగా ఉన్న జలిజలు ప్రచారానికి పూర్తిగా దూరంగా ఉన్నారు. దీంతో పల్లె రఘునాథరెడ్డి అనంతపురంలోని పీవీకేకే విద్యార్థులను రప్పించి రోడ్డుషో చేశారు. అయితే రోడ్‌షో కొత్తచెరువుకు చేరుకోగానే ఎండ వేడికి తట్టుకోలేక పల్లె సింధూరరెడ్డి అనారోగ్యానికి గురయ్యారు. దీంతో కుటుంబీకులు ఆమెను కారులో తీసుకువెళ్లిపోయారు. అనంతరం కార్యక్రమాన్ని కొనసాగించే క్రమంలో పల్లె రఘునాథరెడ్డి ప్రసంగం ప్రారంభించగా...వచ్చిన కొద్దిమంది కార్యకర్తలూ వెళ్లిపోయారు.

EAMCET BATCH STARTS : 18th MARCH
NEET JEE-IIT
AC CAMPUS | ONLY GIRLS
GLOBAL SCHOOL COLLEGE Near SJR Function Hall Opp.TV Tower, ANANTAPUR
9247134363, 9440823082 | హాస్టల్ కలదు

JEE/ NEET/ EAPCET
శ్రీ మాస్టర్స్

క్లుప్తంగా

ఎన్నికల బరిలో ఎస్‌యూసీఐ(సీ)

అనంతపురం అర్బన్: సార్వత్రిక ఎన్నికల బరిలో సోషలిస్ట్ యూనిట్ సెంటర్ ఆఫ్ ఇండియా (కమ్యూనిస్టు) పార్టీ పోటీ చేస్తోందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బీఎస్ అమర్‌నాథ్ వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదు అసెంబ్లీ, నాలుగు లోక్‌సభ స్థానాల్లో తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తారన్నారు. అనంతపురంలోని ఆజాద్‌నగర్‌లో ఉన్న ఎస్‌యూసీఐ(సీ) జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అభ్యర్థుల జాబితాను ఆయన విడుదల చేసి, మాట్లాడారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రజాతంత్ర ప్రజా ఉద్యమ నిర్మాణమే నిజమైన ప్రత్యామ్నాయ మార్గమని భావించి ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఎస్‌యూసీఐ(సీ) పార్టీ అభ్యర్థులను ప్రజలు బలపర్చాలని కోరారు. పార్టీ తరపున డి.రాఘవేంద్ర (అనంతపురం), వి.రవీంద్ర (హిందూపురం), వి.హరీష్‌కుమార్‌రెడ్డి (కర్నూలు), ఎల్.ఎన్.లక్ష్మీసింగ్ (తిరుపతి), ఎల్.హిమద్వతి (విజయవాడ సెంట్రల్) శాసనసభ స్థానాలకు పోటీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే అనంతపురం లోకసభ స్థానం నుంచి బి.నాగముత్యాలు, విజయవాడ నుంచి జి.లలిత, హిందూపురం నుంచి జి.అశోక్, కర్నూలు నుంచి ఎం.నాగన్న పోటీ చేస్తారన్నారు.

భర్త చేతిలో భార్య హతం


హతురాలు రామాంజినమ్మ

పావగడ: స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని సీకే పురం గ్రామ పంచాయతీ ఉద్దండప్పనపాళ్య గ్రామానికి చెందిన రామాంజినమ్మ (36)ను భర్త రమేష్ కత్తితో గొంతు కోసి హతమార్చాడు. శుక్రవారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది. ఉదయం 11 గంటలకు తమ దుకాణంలో ఉన్న భార్యతో చిన్నపాటి విషయానికి గొడవపడిన రమేష్...అందుబాటులో ఉన్న కత్తి తీసుకుని గొంతు కోశాడు. ఆమె మృతిచెందినట్లు నిర్ధారించుకున్న అనంతరం నేరుగా పావగడ పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. వీరికి ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఘటనపై విచారణ చేపట్టినట్లు సీఐ సురేష్ తెలిపారు.

ఎన్‌పీకుంటలో చోరీ

ఎన్‌పీకుంట: మండల కేంద్రంలో బేకరీ నిర్వహిస్తున్న లోకేష్‌రెడ్డి ఇంట్లో గురువారం రాత్రి చోరీ జరిగింది. బాధితుడు తెలిపిన మేరకు... గురువారం రాత్రి 9 గంటలకు తాము నివాసముంటున్న వీధిలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఆ సమయంలో దుండగులు ఇంటి ప్రహరీ దూకి తాళం బద్దలుగొట్టి లోపలకు ప్రవేశించారు. రాత్రి 10 గంటలకు బేకరీ మూసి ఇంటికెళ్లి చూసేసరికి తలుపులు తెరచి ఉన్నాయి. లోపలకు వెళ్లి పరిశీలిస్తే బీరువాలో దాచిన రూ.70వేల నగదుతో పాటు 3 తులాల బంగారు నగలు, 15 తులాల వెండి సామగ్రి కనిపించలేదు. దీంతో చోరీ జరిగినట్లు నిర్ధారించుకుని సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడకు చేరుకుని పరిశీలించారు. శుక్రవారం ఉదయం క్లూస్ టీంను రంగంలో దించి ఆధారాలు సేకరించారు. ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

ఉచితంగా కార్పొరేట్ విద్య

- ప్రైవేట్ స్కూళ్లలో 25 శాతం సీట్లు
- విద్యాహక్కు చట్టం–2009 ద్వారా ప్రత్యేక, అనాథ, ఎస్సీ, ఎస్టీ, పేద పిల్లలకు 1వ తరగతిలో ఉచిత ప్రవేశాలు
- ఫీజుల భారం భరించనున్న ప్రభుత్వం
- ఈ నెల 25 వరకూ దరఖాస్తుకు గడువు



ప్రవేశాలకు అంగీకారం తెలుపుతూ రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రైవేట్ పాఠశాలలు	
అనంతపురం జిల్లా	473
శ్రీసత్యసాయి జిల్లా	294
ఇప్పటి వరకూ అందిన దరఖాస్తుల సంఖ్య	
అనంతపురం జిల్లా	1,073
శ్రీసత్యసాయి జిల్లా	238

హిందూపురం టౌన్: కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు ఉచితంగా విద్యనందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. విద్యాహక్కు చట్టాన్ని పక్కాగా అమలు చేస్తుండడంతో వేల రూపాయల డొనేషన్లు, ఫీజులు లేకుండా పేద విద్యార్థులు కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకునే అవకాశం కల్పిస్తోంది. విద్యాహక్కు చట్టాన్ని ప్రభుత్వం పటిష్టంగా అమలు చేస్తుండడంతో 25 శాతం సీట్లను పేద విద్యార్థులకు కేటాయిస్తూ పలు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు ముందుకు వచ్చాయి. ఇప్పటికే అనంతపురం జిల్లాలో 473, శ్రీసత్యసాయి జిల్లాలో 294 పాఠశాలల యాజమాన్యాలు అంగీకారం తెలుపుతూ విద్యాశాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవడమే ఇందుకు నిదర్శనం.

దరఖాస్తులకు ఆహ్వానం

విద్యా హక్కు చట్టం కింద ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 1వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ మొదలైంది. 2024–25 విద్యాసంవత్సరానికి గాను ఇప్పటికే నోటిఫికేషన్ విడుదలైంది. విద్యాహక్కు చట్టం మేరకు ప్రభుత్వ గుర్తింపు ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లను పేద వర్గాల పిల్లలకు కేటాయిస్తే ఆ ఫీజు మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తోంది. ఈ క్రమంలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు జగన్ సర్కార్ సీట్లు కేటాయించేలా చర్యలు తీసుకుంది. ఉచిత ప్రవేశాలు కల్పించేందుకు నిరాకరించిన యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలంటూ ఇప్పటికే విద్యాశాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. గతేడాది (2023–24) ఉమ్మడి జిల్లాలో 804 మంది విద్యార్థులు 1వ తరగతిలో ప్రవేశాలు పొందారు. వచ్చే విద్యాసంవత్సరానికి సంబంధించి నోటిఫికేషన్ విడులైనప్పటి నుంచి ఇప్పటి వరకూ అనంతపురం జిల్లాలో 835 మంది, సత్యసాయి జిల్లాలో 238 మంది దరఖాస్తు చేసుకున్నారు.

సందేహాల నివృత్తికి టోల్‌ఫ్రీ నంబర్

అర్హులైన విద్యార్థులు దరఖాస్తులను http://cse.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా అందజేయాలి. ఇందుకు ఈ నెల 25 వరకూ విద్యాశాఖ గడువు విధించింది. అడ్మిషన్లపై క్షేత్రస్థాయిలో ఎంఈఓల ద్వారా విద్యాశాఖ, సమగ్రశిక్ష అధికారులు విస్తృత ప్రచారం కల్పిస్తున్నారు. అందిన దరఖాస్తులను రాష్ట్ర స్థాయిలో పరిశీలించి లాటరీ విధానంలో విద్యార్థులను ఎంపిక చేసి, ఆయా స్కూళ్లకు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తారు. దీనిపై సందేహాల నివృత్తికి ప్రభుత్వం ప్రత్యేకంగా 1800–4258599 టోల్‌ఫ్రీ నంబరును అందుబాటులోకి తీసుకువచ్చింది.

25 శాతం సీట్లు ఎవరికి?

అనాథ, దివ్యాంగ, హెచ్ఐవీ బాధితుల పిల్లలకు 5 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 4 శాతం, బలహీన వర్గాల పిల్లలకు 6 శాతం వెరసి మొత్తం 25 శాతం సీట్లను విద్యాహక్కు చట్టం కింద ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో కేటాయించాలి. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.20 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ. 1.44 లక్షలు మించి ఉండరాదు. విద్యార్థులు నివాసం ఉండే (ఆధార్‌కార్డు ఆధారం) ప్రాంతానికి కిలోమీటరు పరిధిలో ఉన్న పాఠశాలలకు తొలి ప్రాధాన్యత ఇస్తారు. ఆ తర్వాత మూడు కిలోమీటర్ల పరిధిలోని పాఠశాలలకు కేటాయిస్తారు. పూర్తి వివరాలకు సంబంధిత ఎంఈఓ కార్యాలయంలో సంప్రదించాలి.

విస్తృత ప్రచారం చేస్తున్నాం



ప్రైవేట్ పాఠశాలల్లో నిరుపేద విద్యార్థులకు 25 శాతం ఉచిత సీట్ల అవకాశంపై విస్తృత ప్రచారం చేస్తున్నాం. మండల విద్యాశాఖ అధికారుల ద్వారా ప్రతి స్కూల్‌లోనూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు తెలియజేస్తున్నాం. అనంతపురం జిల్లాలో ఇప్పటి వరకూ 835 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 25వ తేదీ వరకూ దరఖాస్తులకు గడువు ఉంది. రాష్ట్ర స్థాయిలో లాటరీ విధానం ద్వారా ఆయా స్కూళ్లకు విద్యార్థులను ఎంపిక చేస్తారు.

– వరప్రసాదరావు, సమగ్ర శిక్ష ఏపీసీ అనంతపురం

పేద పిల్లలకు మంచి అవకాశం



విద్యాహక్కు చట్టం–2009 కింద ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో పేద పిల్లలు చదువుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోంది. ఆయా వర్గాల వారికి ఇదో మంచి అవకాశం. ఫీజుల భారాన్ని ప్రభుత్వమే భరిస్తోంది. విద్యాహక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. జిల్లాలో గుర్తింపు పొందిన అన్ని పాఠశాలలు ఇప్పటికే ప్రవేశాలకు అంగీకారం తెలుపుతూ పేర్లు నమోదు చేసుకున్నాయి. ఈ నెల 25 వరకూ దరఖాస్తులకు గడువు ఉంది. అర్హత కలిగి, ఆసక్తి ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలి.

– మీనాక్షి, డీఈఓ

అమ్మఒడితో కొండంత భరోసా

- పేదల చదువులకు బాసటగా నిలిచిన జగన్ సర్కార్
- జిల్లాలో 4 విడతల్లో 1,66,398 మందికి లబ్ధి

పుట్టపర్తి: పిల్లలు నోటు బుక్ కావాలన్నా... ఓ పెన్ను కొనాలన్నా.. రికార్డు బుక్కులు లేవు అన్నా... అవసరమయ్యే డబ్బు చేతిలో లేక తల్లడిల్లిపోయే తల్లులెందరో ఉన్నారు. పేదరికం కారణంగా పిల్లలను చదివించుకోలేక బడి మాన్పించి పనులోకి పిలుచుకెళ్లే కుటుంబాలూ ఎన్నో ఉన్నాయి. ఇది 2019కు ముందు ఉన్న పరిస్థితి. ఆ సమయంలోనే ప్రతిపక్ష నేతగా తాను చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్రలో ఇలాంటి దయనీయ పరిస్థితులను చూసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చలించిపోయారు. 'నేను విన్నాను.. నేను ఉన్నాను'అంటూ ఆ సమయంలో నిరుపేద తల్లులకు ఆయన భరోసానిచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నిరుపేద కుటుంబాన్ని ఆదుకుంటానన్నారు. బడికి వెళుతున్న ప్రతి విద్యార్థి తల్లుల ఖాతాల్లోకి అమ్మఒడి పథకం కింద నేరుగా రూ.15 వేలు జమ చేస్తానని మాటిచ్చారు. అధికారం చేపట్టిన తర్వాత ఇచ్చిన మాట నెరవేర్చారు. లక్షలాది మంది నిరుపేద విద్యార్థుల చదువులకు బాసటగా నిలిచారు. ఓ నిశ్శబ్ద విప్లవానికి తెరతీసిన ఈ పథకం ద్వారా నాలుగు విడతల్లో జిల్లా వ్యాప్తంగా 1,66,398 మందికి లబ్ధి చేకూరింది. గడచిన 57 నెలల్లో తల్లుల ఖాతాల్లోకి రూ.946.49 కోట్లను సీఎం వైఎస్ జగన్ జమ చేశారు.

జగనన్నకు రుణపడ్డాం



పేద పిల్లల చదువుల కోసం సీఎం వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన పథకాలు ఎంతో బాగున్నాయి. 1వ తరగతి నుంచి ఇంటర్ వరకూ చదివే విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి అమ్మ ఒడి పథకం ద్వారా రూ.15 వేలు జమ చేశారు. నా బ్యాంక్ ఖాతాలోనూ నాలుగు విడతలుగా రూ.57 వేలు జమ అయింది. మా కుమారుడి ఉన్నత చదువులకు ఢోకా లేకుండా చేసిన సీఎం వైఎస్ జగనన్నకు మేమెంతో రుణపడ్డాం.

– సౌభాగ్య, బీడుపల్లి, పుట్టపర్తి మండలం

జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

అనంతపురం: ఈ నెల 28 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకూ మహారాష్ట్రలోని ఔరంగాబాద్ వేదికగా జరిగే జాతీయ స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనే బాలబాలికల జట్ల ఎంపిక ప్రక్రియ శుక్రవారం అనంత క్రీడాగ్రామంలో నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన దాదాపు 200 మంది క్రీడాకారులు హాజరు కాగా, వీరిలో ప్రతిభ చూపిన వారిని జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఎంపికైన బాలుర జట్టులో జి.నానిబాబు, కె.రోహిత్, జ్యోతి ప్రకాష్, జనార్ధన్ (విజయనగరం), శశి, మురళి (అనంతపురం), వంశీ (చిత్తూరు), జగన్, సాత్విక్ (కర్నూలు), పవన్ (శ్రీకాకుళం), ధీరజ్ (నెల్లూరు), చరణ్‌తేజ (ప్రకాశం), బద్రీనాథ్ (వైఎస్సార్), కుష్వంత్ (కృష్ణా), కార్తీక్, పార్థసారథి (గుంటూరు), మనోజ్ (విశాఖపట్నం), వీరబాబు (తూర్పు గోదావరి) ఉన్నారు. అలాగే బాలికల జట్టులో దేవీప్రియ (శ్రీకాకుళం), వి.చైతన్య, తేజస్విణి, భువనేశ్వరి (విజయనగరం), కె.తిరుమల (గుంటూరు), కె.దీవెన (ప్రకాశం), ఆర్.సానియా, బి.భాగ్యలక్ష్మి (అనంతపురం), ఎ.ఉమ, పి.ఇందు, ఆర్.హేమలత(చిత్తూరు), వి.వాసంతి (ప్రకాశం), వి.పూర్ణిమ (తూర్పు గోదావరి). పి.వినయ, పి.సన్నీ (వైఎస్సార్), ఎం. కృతిక (కర్నూలు) చోటు దక్కించుకున్నారు. వీరికి ఈ నెల 20 నుంచి 27వ తేదీ వరకూ అనంత క్రీడాగ్రామంలో శిక్షణా శిబిరం ఉంటుందని ఏపీ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సీఈఓ వెంకటేశులు తెలిపారు. సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి నాగేంద్ర, పీడీ గోపాలరెడ్డి, చిత్తూరు జిల్లా సెక్రెటరీ రమేష్, సాంబశివరావు (ఎన్టీఆర్ జిల్లా), నరసింహారెడ్డి (గుంటూరు) పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ పోటీలకు తగరకుంట విద్యార్థి


రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రాజెక్టును ప్రదర్శిస్తున్న వంశీకుమార్

కనగానపల్లి: మండలంలోని తగరకుంటలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి వంశీకుమార్ (గుంతపల్లి గ్రామానికి చెందిన నరసింహులు కుమారుడు) జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ పోటీలకు అర్హత సాధించాడు. శుక్రవారం ఆ పాఠశాల హెచ్‌ఎం మల్లికార్జున మాట్లాడుతూ... పాఠశాలకు చెందిన సైన్స్ ఉపాధ్యాయుడు శివయ్య సహకారంతో విద్యార్థి రూపొందించిన డ్యూయల్ స్టవ్ ప్రాజెక్ట్ రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో వేడి నీటి కోసం కట్టెల పొయ్యి పక్కనే ఏర్పాటు చేసుకునే పంత (కుండ) తరహాలోనే గ్యాస్ స్టౌ ఆధారంగా ఒకేసారి వంట, వేడినీటిని సిద్ధం చేయడం ఈ ప్రాజెక్ట్ ఉద్దేశమన్నారు. సహజ వనరుల సద్వినియోగంపై రూపొందించిన ఈ ప్రాజెక్టుకు జాతీయ స్థాయిలోనూ ఆదరణ లభ్యమవుతుందని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతిభ చాటిన విద్యార్థితో పాటు గైడ్ టీచర్‌ను ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అభినందించారు.

వినియోగదారుల హక్కుల పరిరక్షణే ధ్యేయం


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న జేసీ అభిషేక్‌కుమార్, తదితరులు

పుట్టపర్తి అర్బన్: వినియోగదారుల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు జేసీ అభిషేక్‌కుమార్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వంశీకృష్ణారెడ్డి తెలిపారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని శుక్రవారం కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఏ వ్యాపారానికైనా వినియోగదారులు మూలస్తంభాలన్నారు. అయితే వ్యాపార సంస్థలకు వినియోగదారులపై ఎప్పుడూ చిన్న చూపే ఉంటుందన్నారు. వినియోగం లేకుంటే ఉత్పత్తి ఉండదని, ఉత్పత్తి లేకుంటే ఆర్థిక ప్రగతి సాధించలేమని స్పష్టం చేశారు. జిల్లాలో వివిధ పాఠశాలల్లో 312 కన్స్యూమర్ క్లబ్‌లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మోసపూరిత ప్రకటనలకు వినియోగదారులు మోసపోకూడదన్నారు. జీఎస్టీ, ఎంఆర్‌పీ, వంట గ్యాస్ డెలివరీ తదితర వాటికి తప్పనిసరిగా రసీదు తీసుకోవాలన్నారు. సత్వర న్యాయం కోసం హెల్ప్‌లైన్ 1967/1800ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్న పలువురు సేవలను గుర్తించి జ్ఞాపికలు అందజేశారు. అంతకు ముందు ప్రపంచ వినియోగదారుల హక్కుల పరిరక్షణ పోస్టర్లను, సంచికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సివిల్ సప్లయీస్ మేనేజర్ అశ్వత్థనాయక్, తూనికలు కొలతల జిల్లా అధికారి శివశంకర్, ఆర్టీసీ డిపో మేనేజర్ ఇనాయితుల్లా, డీటీలు విజయనిర్మల, రమేష్, వాణి, మాస్టర్ ట్రైనర్లు డాక్టర్ గోపాల్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, రవిచంద్రారెడ్డి, వెంకటేష్, రెడ్స్ శోభ, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కంప్యూటర్ ఆపరేటర్ మృతి


మృతుడు చందు

ధర్మవరం రూరల్: చెట్టును ఢీకొన్న ఘటనలో ఓ ద్విచక్ర వాహన చోదకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన మేరకు... రాప్తాడు మండలం బోగినేపల్లికి చెందిన నాగప్ప కుమారుడు చందు (26) అవివాహితుడు. మలూరులోని టోల్‌ప్లాజాలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం ఉదయం వ్యక్తిగత పనిపై ధర్మవరానికి వచ్చిన ఆయన పని ముగించుకుని ద్విచక్ర వాహనంపై తిరుగు ప్రయాణమయ్యాడు. కుణుతూరు వద్దకు చేరుకోగానే వాహన వేగాన్ని నియంత్రించుకోలేక నేరుగా వెళ్లి చెట్టును ఢీకొన్నాడు. ఘటనలో తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ధర్మవరం రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

కోనేరులో పడి బాలుడి మృతి


మృతుడు హరికిరణ్

ఆత్మకూరు: మండలంలోని సనప గ్రామంలో జరుగుతున్న మాధవరాజుల ఉత్సవాల్లో అపశ్రుతి చోటు చేసుకుంది. ఉత్సవాల్లో పాల్గొనేందుకు కుటుంబసభ్యులతో కలసి వచ్చిన ఓ బాలుడు ప్రమాదవశాత్తు కోనేరులో పడి మృతి చెందాడు. వివరాలు... రామగిరి మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన హరికిరణ్ (10), అదే గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాల్గవ తరగతి చదువుతున్నాడు. తమ బంధువులతో కలసి శుక్రవారం సనప మాధవరాజుల పరుషకు వచ్చాడు. ఈ క్రమంలో స్నానం చేసేందుకు ఆలయం వద్ద ఉన్న కోనేరులోకి దిగిన బాలుడు.. ప్రమాదవశాత్తు కాలుజారి అందులోకి పడిపోయాడు. విషయాన్ని గమనించిన అక్కడి వారు వెంటనే కోనేరులో దూకి బాలుడిని వెలికి తీసేలోపు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు అక్కడు చేరుకుని గుండెలవిసేలా రోదించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

EXCELLENT COACHING

■ శ్రీసత్యసాయి అకాడమి ఆధ్వర్యంలో EAMCET, JEE, NEET, POLYCET, APRJC, IIIT, RDT CET కోచింగ్ ఇవ్వబడును. అడ్మిషన్స్ ప్రారంభం అయ్యాయి. Cell : 9515149984, 6305426067. [A-1762]

DISTANCE EDUCATION

■ ఆంధ్ర యూనివర్సిటీ & ANU అడ్మిషన్స్ జరుగుచున్నవి. BA, B.Com, B.Sc, (TM/EM) (All Groups), M.A, M.Com, M.Sc (All Subjects) M.B.A, M.S.W, B.Li.Sc, M.Li.Sc. డా॥ బి. మధుసూదన. ఫోన్ : 83282 78245 [V- 6431]

REAL ESTATE

ALL ESTATE SALE

■ రాప్తాడు, బెంగళూరు హైవే AHUDA ఆమోదిత లేఅవుట్ మహతి గ్రూప్ PLEASANT VALLEY లో ఓపెన్ ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర : 9121510333, 9392183377, 9281024684. [A-1757]

■ అనంతపురము, ఆలమూరు AHUDA ఆమోదిత లేఅవుట్ మహతి గ్రూప్ GMR కాలనీలో కొత్త విల్లా ఖాళీ ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్రదించండి : 9121510333, 9392183377, 9281024684. [A-1758]

■ A.P. స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ హంపాపురం ప్రక్కన NH44 వద్ద AHUDA ఆమోదిత లేఅవుట్ మహతిగ్రూప్ హైవే కౌంటీలో కొత్త ఖాళీ ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర : 9121510333, 9392183377, 9281024684. [A-1759]

ప్లాట్లు అమ్మబడును

■ అనంతపురము టౌన్ మారుతీనగర్, గణేష్ హోటల్ వెనుక, నవయుగ ఎస్టేట్స్ వారు కొత్తగా ప్రారంభించిన సమృద్ధి అపార్ట్‌మెంట్ నందు డూప్లెక్స్ మరియు కొన్ని ప్లాట్లు మాత్రమే అమ్మకమునకు కలవు. కావలసినవారు సంప్రదించండి. సెల్ : 9440266241. [A-6263]

TO-LET

■ ధర్మవరం పార్థసారథినగర్, హోండా షోరూం ఎదురు, RSN ప్లాజా నందు 1st & 2nd ఫ్లోర్ (ప్రతి ఫ్లోర్ 1270 Sq.ft) కమర్షియల్ స్పేస్ బాడుగకు ఇవ్వబడును. సంప్ర: 9704090292, 9989698499. [NA-11668]

బాడుగకు

■ ATP కోర్టు రోడ్డు మ్యాక్స్ షోరూం వెనకాల సింగిల్ బెడ్ రూం బాడుగకు ఇవ్వబడును. సంప్రదించండి. సెల్ : 9441918895. [A-7235]

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 90009 92521 [B-2411]

WANTED

■ మా ఆఫీసులో వర్క్ చేయుటకు లేడీ టెలి కాలర్స్ కావలెను.Q:10th, జీతం:7000 to 15000 + ఇన్సెంటివ్స్. Cont: Cell:9133223529. [A-1763]

■ వర్కర్స్ కావలెను కనీసం 10వ తరగతి చదివిన వారు తమ బయోడేటాతో సంప్ర॥ # SLV బుక్ స్టాల్, ATP. Cell: 9705974730 & 9848080123. [A-1760]

■ అనంతపురము టౌన్‌లో S.S. సెక్యూరిటీ సర్వీసెస్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & సెక్యూరిటీ సూపర్ వైజర్స్ కావలెను. జీతం : 10,000 నుండి 15,000 వరకు ఉండును. 8247595187, 7981206754. [A-784585]

■ Wanted Paediatrician, ENT Surgeon, Hospital Administrator, Marketing Manager For Multi Speciality Hospital - Ongole. Whatsapp C.V ✆ 98495 95190 [O-192111]

■ WALK IN INTERVIEW - Medical Representative H.Q. ANANTAPURAM, NELLORE & VIJAYWADA. Qualification: Any Graduation or D. Pharmacy. 8919730457. [H-799916]

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. మీ పేరు, అడ్రస్ కాల్ / వాట్సాప్ చేయగలరు. 90596 63584, 95026 15217. [M -1233885]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520,89197 39694. [M -1167544]

■ అనంతపురములో మా హోమ్‌లో ఉంటూ పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ఏ బాదరబంది లేని స్త్రీలు & ఆయాలుగా కావలెను. జీతం : 10 - 18 వేలు + వసతి + భోజనం ఫ్రీ. ఫోన్ : 9014119896. [A-784590]

■ అనంతపురం పట్టణంలోని NRI జూనియర్ కళాశాలలో పని చేయుటకు లేడీ టెలికాలర్లు, రిసెప్షనిస్ట్, ఫ్రంట్ ఆఫీస్ మేనేజర్ కావలెను. జీతం: 10–18 వేలు. సెల్: 9494472722. [A-1770]

■ శ్రీ సత్యసాయి అకాడమీ నందు జాబ్ చేయుటకు (FEMALE) టెలికాలర్స్ కావలెను. సెల్ : 9515149984, 6305426067, అనంతపురము. [A-1764]

■ సేల్స్ రెప్రెజెంటేటివ్స్ (పురుషులు మాత్రమే) కావలెను. స్థానికులై ఉండవలెను. Q: ఇంటర్ / డిగ్రీ, వయస్సు : 25 సం॥ పైన. అడ్రస్ : ఇలాహి ఏజెన్సీస్, రైల్వే స్టేషన్ రోడ్డు, R.C నగర్, అనంతపురము. సెల్ : 9848604533 [A-1767]

■ ప్రముఖ ఎయిర్‌పోర్ట్‌లో పనిచేయుటకు లోడింగ్ సూపర్‌వైజర్స్, హౌస్ కీపింగ్ సూపర్‌వైజర్స్, డ్రైవర్స్, కార్గో లోడర్స్,కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. జీతం: 25000/- 35000/- రూం+భోజనం ఫ్రీ. ఫోన్ 7093789794. [H-788072]

■ సెక్యూరిటీ గార్డ్ జీతం 12000 సెక్యూరిటీ సూపర్‌వైజర్ 15000 PF ESI రూము ఫ్రీ విశాల వాతావరణంలో మాగడి రోడ్ సిగల్ గేట్ దగ్గర కావలెను. సెల్: 8179196300, 8904040900 [T-1252698]

■ IRP Infra Tech (P) Ltd., నందు A.P. లోని అన్ని జిల్లాల్లో పనిచేయుటకు Electrical & Civil Engineers కావలెను. Exp : 0 to 10 Yrs. Telecom రంగంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. Salary : 20,000/- to 60,000/- Month. Contact : ✆ 82973 13300, 82973 13377. [OA-441]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రధాన శాఖ, పెనుకొండ, శ్రీ సత్యసాయి జిల్లా

ఇ-వేలం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 రూల్ 8(6)తో కలిపి చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల విక్రయానికి ఇ-వేలం విక్రయ ప్రకటన. సాధారణ ప్రజలకు మరియు రుణగ్రహీత(ల)కు గ్యారంటార్(ల)కు నోటీసు ఇచ్చేదేమంటే, దిగువ తెలిపిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు పెట్టబడింది/ఛార్జి చేయబడింది మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రధాన శాఖ, పెనుకొండ, శ్రీ సత్యసాయి జిల్లా వారి అధీకృత అధికారిచేత నిర్మాణాత్మక స్వాధీనం చేసుకోబడి, "ఎక్కడ ఉన్నవి అలాగే" "ఏదైతే అదే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అదే" ప్రాతిపదికన విక్రయించబడును.

Sl No	రుణగ్రహీత పేరు మరియు గ్యారంటారు చిరునామాలు	ఆస్తివివరణ	బకాయి మొత్తము మరియు తేది	రిజర్వు ధర ధరావతు బిడ్ హెచ్చింపు మొత్తము	ఇ-వేలం తేది మరియు సమయం
1.	మెసర్స్ గౌరి శంకర్ కిసాన్ సేవ కేంద్ర, ప్రొ॥ శ్రీ డి. హంపయ్య సోమందేపల్లి, హిందూపురం రోడ్డు, పెనుకొండ, శ్రీ సత్యసాయి జిల్లా. నివాస చిరునామా: డోర్.నెం.42, పెరుమాళ్లపల్లి గ్రామము, గోరంట్ల మండలము, శ్రీ సత్యసాయి జిల్లా.	ఐటమ్ నెం.1. హిందూపురము ఆర్.డి, పెనుకొండ ఎస్.ఆర్.డి, సోమందేపల్లి మండలము, సోమందేపల్లి గ్రామ పొలము పంచాయితి ఏరియా, వార్డు నెం.5, బాలాజీ నగర్ నందు కల ఆస్తి. ఈ ఆస్తి రిజిష్టర్డ్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం.1087/2010, తేది.17.03.2010 ప్రకారము శ్రీ హంపయ్య తండ్రి: అశ్వర్థప్పకు చెందినది. బాబు సర్వే నెం. విస్తీర్ణం ప్రభుత్వభూమి 114 ఎ.6-63సెంట్లు పైకి ప్లాటు నెం.12 కొలతలు: తూర్పు-పడమర: 48 అడుగులు లేదా 14.64 మీటర్లు, ఉత్తరము-దక్షిణము:22 అడుగులు లేదా 6.72 మీటర్లు. మొత్తము విస్తీర్ణము: 117 చ॥గ॥లు. సరిహద్దులు:తూర్పు:	అకౌంట్ నెం 1) 33927756426 (CC/L) 2) 39462750947 (GECL) 3) 40820743230 (GECL) 1.రూ॥16,09,209/- 2.రూ॥2,73,378/- 3.రూ॥3,58,416/- 07/03/2024 వరకు మరియు వడ్డీ + ఇతర ఖర్చులు అదనము	(Item No.1) Rs.7,60,500/- (Item No.2 & 3) Rs.14,58,900/- ; Rs.76,050/- Rs.1,45,890/- ; Rs. 20,000/-	03/04/2024 ఉ॥11.30 గం॥ల నుండి మధ్యాహ్నం గం॥ 12.00 ని॥ల వరకు (ఐటమ్ నెం.1 కొరకు), మధ్యాహ్నం 12.00 గం॥ల నుండి మధ్యాహ్నం గం॥12.30ని॥ల వరకు (ఐటమ్ నెం.2 & 3 కొరకు)

ప్లాటు నెం.11, పడమర:12 అడుగుల వెడల్పుగల రస్తా, ఉత్తరము: 12 అడుగుల వెడల్పుగల రస్తా, దక్షిణము:ఇదే సర్వే నెంబరులో ప్లాటు నెం.12. మొత్తము విస్తీర్ణము:117 చ॥గ॥లు.

ఐటమ్‌నెం.2. హిందూపురము ఆర్.డి, పెనుకొండ ఎస్.ఆర్.డి, సోమందేపల్లి మండలము, సోమందేపల్లి గ్రామ పొలము పంచాయితి ఏరియా, వార్డు నెం.5, బాలాజీ నగర్ నందు కల ఆస్తి. ఈ ఆస్తి రిజిష్టర్డ్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం.261/2016 తేది.03.02.2016 ప్రకారము శ్రీ హంపయ్య తండ్రి: అశ్వర్థప్పకు చెందినది.

బాబు ప్రభుత్వ భూమి | సర్వే నెం. 111 | విస్తీర్ణం ఎ.14.78 సెంట్లు పైకి ప్లాటు నెం.3

కొలతలు: తూర్పు-పడమర: 26 అడుగులు లేదా 7.93 మీటర్లు, ఉత్తరము-దక్షిణము:46 అడుగులు లేదా 14.03 మీటర్లు. మొత్తము విస్తీర్ణము:132.8 చ॥గ॥లు. సరిహద్దులు: తూర్పు: ప్లాటు నెం.4, పడమర:ఇదే సర్వే నెంబరులో ప్లాటు నెం.2 ఖాళీ స్థలము, ఉత్తరము: సొంత భూమి, దక్షిణము:12 అడుగుల వెడల్పుగల రస్తా.

ఐటమ్‌నెం.3. హిందూపురము ఆర్.డి, పెనుకొండ ఎస్.ఆర్.డి, సోమందేపల్లి మండలము, సోమందేపల్లి గ్రామ పొలము పంచాయితి ఏరియా, వార్డు నెం.5, బాలాజీ నగర్ నందు కల ఆస్తి. ఈ ఆస్తి రిజిష్టర్డ్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం.260/2016 తేది.03.02.2016 ప్రకారము శ్రీ హంపయ్య తండ్రి: అశ్వర్థప్పకు చెందినది.

బాబు ప్రభుత్వభూమి | సర్వే నెం. 111 | విస్తీర్ణం ఎ.14.78సెంట్లు పైకి ప్లాటు నెం.4

కొలతలు: తూర్పు-పడమర: 26 అడుగులు లేదా7.93 మీటర్లు, ఉత్తరము-దక్షిణము:46 అడుగులు లేదా 14.03 మీటర్లు. మొత్తము:132.8 చ॥గ॥లు. సరిహద్దులు: తూర్పు: 12 అడుగుల వెడల్పుగల రస్తా, పడమర:ప్లాటు నెం.3లోని స్వంత భూమి, ఉత్తరము: సొంత భూమి, దక్షిణము:12 అడుగుల వెడల్పుగల రస్తా.

ఇ-వేలం తేదీ 03/04/2024 యొక్క వివరమైన నియమ నిబంధనలు.

ఎ) వెబ్‌సైట్ ద్వారా www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్ ద్వారా మాత్రమే వేలం/బిడ్డింగ్ జరుగును. ఇ-వేలం విక్రయ విధానంలో పాలు పంచుకోనేముందు, వెబ్‌సైట్‌ను వివరమైన నియమ నిబంధనలకు సందర్శించవలసిందిగా బిడ్డరులకు విజ్ఞప్తి.
బి) అధీకృత అధికారి ముందస్తు అనుమతితో 17/03/2024 నుండి 30/03/2024 వరకు ఉ॥ 10.00 నుండి సా॥4.00 మధ్య ఆస్తిని తనిఖీ చేసుకోవచ్చును.
సి) రిజర్వు ధరకన్నా ఎక్కువ ధరకు ఆస్తి విక్రయించబడుతుంది మరియు వేలంలో పాల్గొనుచున్న బిడ్డర్లు వేలం ప్రక్రియ సమయంలో తమ ఆఫర్లను పెంచవచ్చును.
డి) రిజర్వు ధరలో 10% ధరావతును డిమాండు డ్రాఫ్టు ద్వారా అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రధాన శాఖ, పెనుకొండ, శ్రీ సత్యసాయి జిల్లా వారి పేరిట ద్వారా కానీ లేదా ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రధాన శాఖ, పెనుకొండ, శ్రీ సత్యసాయి జిల్లా అకౌంట్ నం.37608373107, ఐఎఫ్‌ఎస్‌సి కోడ్:SBIN0000790 పేరిట 30/03/2024 సా.4.00గం॥లోగా చెల్లించాలి.
ఇ) ఆసక్తి గల బిడ్డరకు పరిగణనలో ఉన్న డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికేట్ మరియు ఇ-మెయిల్ అడ్రసు ఉండాలి. డిజిటల్ సిగ్నేచర్ వివరాలకు దయచేసి సర్వీసు ప్రొవైడర్ మెసర్స్ సి1 ఇండియా లిమిటెడ్, https://www.bankeauctions.com మరియు ఆంధ్రప్రదేశ్ ప్రాంతానికి సంప్రదించవలసిన వ్యక్తి పేరు పి.ధరణి కృష్ణ, మొబైల్:9948182222, ఇ-మెయిల్ ఐడి:dharani.p@c1india.com సపోర్ట్ మరియు బ్యాకప్ ఆఫీసు సపోర్ట్ టీం కాంటాక్టు నెంబరు ల్యాండ్ లైన్:0124-4302021/22/23/24 , మొబైల్:91-7291981124/1125/1126.
ఎఫ్) ధరావతు చెల్లించాక ఆసక్తిగల బిడ్డర్లు దిగువ డాక్యుమెంట్లు/వివరాలను 30/03/2024 సా.4.00 గం॥లోగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రధాన శాఖ, పెనుకొండ, శ్రీ సత్యసాయి జిల్లా కు స్వయంగా లేదా ఇ-మెయిల్ ద్వారా సమర్పించాలి.
1) ధరావత్తు నిమిత్తం డిమాండు డ్రాఫ్ట్/పే ఆర్డరు ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా చెల్లించినట్లయితే యుటిఆర్ నంబరుతో అక్నాలెడ్జ్‌మెంట్ రశీదు సమర్పించవలెను.
2) పాన్ కార్డు, ఐడి ప్రూఫ్ మరియు అడ్రసు ప్రూఫ్ ఫోటో కాపీలు, కానీ బిడ్ మొత్తంలో 25% మిగిలిన మొత్తమును చెల్లించునపుడు బ్యాంకుకు వీటి ఒరిజినల్ డాక్యుమెంట్లను గెలుపొందిన బిడ్డరు సమర్పించాలి.
3) బిడ్డరు పేరు, సంప్రదించవలసిన నంబరు, అడ్రసు, ఇ-మెయిల్ ఐడి సమర్పించాలి. 4) ధరావతును ఆన్‌లైన్ ద్వారా తిరిగి ఇచ్చేందుకు బిడ్డరు అకౌంట్ వివరాలు సమర్పించాలి.
జి) ఆసక్తి గల బిడ్డర్లు తమ పేరును మెసర్స్ సి1 ఇండియా లిమిటెడ్ పోర్టలు వద్ద నమోదు చేసుకొని ఉచితంగా తమ యూజర్ ఐడి మరియు పాస్‌వర్డును పొందవచ్చును. ఆసక్తి గల బిడ్డరు ఆన్‌లైన్ ఇ-వేలంలో శిక్షణ సర్వీసు ప్రొవైడరు మెసర్స్ సి1 ఇండియా లిమిటెడ్ https://www.bankeauctions.com నుంచి పొందవచ్చును మరియు ఆంధ్రప్రదేశ్ రీజియన్‌కు సంప్రదించవలసిన వ్యక్తి పేరు పి.ధరణి కృష్ణ, మొబైల్ నెం.9948182222 ఇమెయిల్ ఐడి:dharani.p@c1india.com సపోర్ట్ మరియు బ్యాకప్ ఆఫీసు: సపోర్ట్ టీం కాంటాక్టు నెంబరు ల్యాండ్ లైన్:0124-4302021/22/23/24 , మొబైల్:91-7291981124/1125/1126.
హెచ్) గెలుపొందని బిడ్డరుల ధరావతు వారికి తిరిగి ఇవ్వబడుతుంది. ధరావతుకు వడ్డీ ఇవ్వబడదు.
ఐ) పైన తెలిపిన ప్రకారంగా రిజర్వు ధరతో వేలం ప్రారంభం అవుతుంది. రూ.20,000/-ల గుణిజాలతో తమ ఆఫరులను బిడ్డర్లు పెంచవచ్చును. ఆన్‌లైన్ వేలం ముగిసే సమయానికి (రిజర్వు ధర కన్నా ఎక్కువగా) అతి పెద్ద బిడ్‌ను సమర్పించిన బిడ్డరు గెలిచినట్లుగా ప్రకటించబడును. సెక్యూర్డ్ క్రెడిటార్ ఆమోదానికి లోబడి, గెలుపొందిన బిడ్డరు పేరిట విక్రయం నిర్ధారించబడుతుంది.
జె) గెలుపొందిన బిడ్డరు విక్రయ వేలంలో 25% (ఇంతకు మునుపే చెల్లించిన ధరావత్తుతో సహా) మొత్తమును అతనిని/ఆమెను గెలుపొందిన బిడ్డరుగా ప్రకటించినవెంటనే చెల్లించాలి మరియు సెక్యూర్డ్ క్రెడిటార్‌చేత విక్రయం నిర్ధారించబడిన తేది నుండి 15 రోజులలోగా మిగిలిన మొత్తాన్ని చెల్లించాలి. గెలుపొందిన బిడ్డరు కనుక విక్రయ వేలంను చెల్లించుటలో విఫలం అయితే, వారిచేత డిపాజిట్ చేయబడిన సొమ్ము ఏ నోటీసు లేకుండా అధీకృత అధికారిచేత జమ చేసుకోబడును మరియు ఆస్తి మరోమారు అమ్మకానికి పెట్టబడును.
కె) రూ.50 (రూపాయలు యాభై లక్షలు) లక్షలకు పైగా గల విక్రయ లావాదేవీలకు, గెలుపొందిన బిడ్డరు విక్రయ ధనంపై 1% రేటు చొప్పున టిడిఎస్‌ను తగ్గించుకోవలసి ఉంటుంది మరియు బ్యాంకుకు ఒరిజినల్ టిడిఎస్ సర్టిఫికెట్‌ను సమర్పించాలి.
ఎల్) వర్తించు కన్వేయన్స్, స్టాంపు డ్యూటీ/జిఎస్‌టి రిజిస్ట్రేషన్ ఛార్జీలు మొదలగు ఖర్చులన్నింటినీ గెలుపొందిన బిడ్డరు మాత్రమే భరించాలి.
ఎమ్) ఏ కారణం చూపకుండానే, వేలం యొక్క నియమ నిబంధనలను మార్చేందుకు, వేలాన్ని వాయిదా/రద్దు చేసేందుకు అధీకృత అధికారి హక్కులు కలిగి ఉన్నారు.
ఎన్) ఇంటర్నెట్ పరుసాయం లేని ఇ-వేలంలో పాల్గొనాలనే ఆసక్తి ఉన్న బిడ్డర్లు సంబంధిత సర్కిల్ ఆఫీసు లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రధాన శాఖ, పెనుకొండ, శ్రీ సత్యసాయి జిల్లాను సంప్రదించవచ్చు. వారు ఫెసిలిటేటింగ్ సెంటర్‌గా తగు ఏర్పాట్లు చేయగలరు.
ఓ) అదనపు వివరాలకు, అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రధాన శాఖ, పెనుకొండ, శ్రీ సత్యసాయి జిల్లా (ఫోన్ నెం.9959550021) ఇ-మెయిల్ ఐడి:sbi.00790@sbi.co.in లేదా మెసర్స్ రాయలసీమ ఎంటర్ ప్రైజస్, కాంటాక్ట్ నంబర్లు: 9490744514, 9666681372 ను సంప్రదించవచ్చును. సర్వీసు ప్రొవైడరు మెసర్స్ సి1 ఇండియా లిమిటెడ్,https://www.bankeauctions.com మరియు ఆంధ్రప్రదేశ్ రీజియన్‌కు సంప్రదించవలసిన వ్యక్తి పేరు పి. ధరణి కృష్ణ మొబైల్ నెం. 9948182222, ఇమెయిల్ ఐడి:dharani.p@c1india.com సపోర్ట్ మరియు బ్యాకప్ ఆఫీసు సపోర్ట్ టీం కాంటాక్టు నంబరు ల్యాండ్ లైన్ 0124-4302021/22/23/24 మొబైల్:+ 91-7291981124/1125/1126

ప్రత్యేక సూచనలు/ హెచ్చరిక

తమ ప్రయోజనాలకొరకు ఆఖరి నిమిషంలో బిడ్డింగ్ చేయడాన్ని బిడ్డర్లు మానుకోవాలి. ఇటువంటి సందర్భాలలో బిడ్డరు లేదా వెండార్ యొక్క లోపాలు/వైఫల్యాలకు (ఇంటర్నెట్ ఫెయిల్యూర్, పవర్ ఫెయిల్యూర్ మొదలగునవి) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదా సర్వీసు ప్రొవైడరు ఎటువంటి బాధ్యత వహించరు. ఇటువంటి అనిశ్చిత పరిస్థితులను అధిగమించి వేలంలో విజయవంతంగా పాల్గొనేందుకు గానూ ఏర్పాటు చేసుకోవాల్సిందిగా బిడ్డర్లకు సలహా ఇవ్వబడుతున్నది.

గమనిక:- ఇంతకుముందు జారీ చేసిన ఇ-వేలం అమ్మకము ప్రకటనలు ఉపసంహరించబడినవి.

స్థలము: పెనుకొండ
తేది:13.03.2024

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.